విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 19 ఫిబ్రవరి, 2025. 4 పేజీలు

అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులపై జామాయిల్ స్మగ్లర్ల దాడిని ఖండించిన ముప్పాళ్ళ

వార్త మెయిన్‌లో

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు :ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకై ప్రభుత్వం ఖర్చు చేసే కోట్లాది రూపాయలు సార్ధకం కావాలంటే వైద్య సిబ్బంది సహకారం అవసరమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు నియోజకవర్గానికి చెందిన జొన్నవాడ, రామతీర్థం పీహెచ్ సి లకు జాతీయ స్థాయిలో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ సాధించిన సందర్భంగా డాక్టర్లు వైద్య సిబ్బందిని ఆమె అభినందించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది అభినందన సభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వున్న 58 పీహెచ్ సి లకు గాను 2023 2024 సంవత్సరాలలో వరుసగా కోవూరు నియోజకవర్గానికి చెందిన జొన్నవాడ, రామతీర్థం పీహెచ్ సి లకు జాతీయ స్థాయిలో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ దక్కడం గర్వంగా వుందన్నారు. అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో వైద్య సేవలందించి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న జొన్నవాడ, రామతీర్థం పి హెచ్ సి ల పనితీరును ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్ కు వచ్చే పేదల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆమె డాక్టర్లకు సూచించారు. తాను కోవూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నిరంతర ఆకస్మిక తనిఖీలతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిలో మార్పు వచ్చిందన్నారు. %జూ=% నిధులతో ఇందుకూరుపేట 20 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. బుచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 10 లక్షలు ఎంపి నిధులు వెచ్చించి మార్చురి నిర్మిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం, జొన్నవాడ పీహెచ్సి కి చెందిన డాక్టర్ అమరేంద్ర రెడ్డి, అహమద్ బాషాలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పశు వికాస్ దినోత్సవం వేళ, బహుళ వేదికలలో నిర్వహించిన అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (ఎస్ఎంఎఫ్‌జి)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీని ద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు. భారతదేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70% మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతున్నారు. అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు మరియు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుంది, ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. వార్షిక ఎస్ఎంఎఫ్‌జి కార్యక్రమంలో 6,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు, ఇది గ్రామీణ సంక్షేమం పట్ల కంపెనీ నిబద్ధతను వెల్లడించింది. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ, "ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించడం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నాము. భారతదేశ వ్యాప్తంగా 1000ం శాఖల నిర్వహణతో, మా ప్రాథమిక దృష్టి టైర్-2ం ప్రాంతాలపై నిలిచింది, మా శాఖలలో దాదాపు 90% ఈ ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడ్డాయి. వాస్తవానికి, గత రెండు సంవత్సరాలలో, మేము దాదాపు 300 శాఖలను జోడించాము, అన్నీ టైర్-2ం భౌగోళిక ప్రాంతాలలో ఉన్నాయి. సరైన ఉత్పత్తులు మరియు ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక చేరికను ప్రోత్సహించడం మా లక్ష్యం, అది కమ్యూనిటీలకు వారి జీవిత చక్రంలోని ప్రతి దశలో వారికి సేవ చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. అంకితభావంతో బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడంలో తమ అత్యుత్తమ నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించిన మా ప్రతి ఉద్యోగికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం పశు వికాస్ దినోత్సవం పశువుల సంరక్షణలో అంచనాలను అధిగమించడమే కాకుండా, భారతదేశంలోని బహుళ వేదికలలో ప్రత్యేక విజ్ఞాన సెషన్‌లను పరిచయం చేయటం నిజంగా సంతోషముగా ఉంది, ఇది మాకు గిన్నిస్ ప్రపంచ రికార్డును సంపాదించిపెట్టింది." అని అన్నారు. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ "బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠాన్ని నిర్వహించినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నుండి అందుకున్న గుర్తింపు ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్‌లోని ప్రతి ఒక్కరికీ గర్వించదగ్గ మరియు నిర్వచించదగిన క్షణం. ఒక కంపెనీగా, మేము అంతర్జాతీయ స్థాయిలో చరిత్ర పుస్తకాలలో మా పేరును లిఖించుకున్నాము. వినూత్నమైన , స్థిరమైన సామాజిక-ఆర్థిక కార్యక్రమాల ద్వారా మేము విస్తృతంగా సేవలందిస్తున్న సమాజాలను ఉద్ధరించడానికి కృషి చేయడం కొనసాగించాలనే విశ్వాసాన్ని ఇది ఇస్తుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డును నెలకొల్పడం గ్రామీణ సంక్షేమం పట్ల మా అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు వారి జీవితంలోని పలు దశలలో మా ఆర్థిక పరిష్కారాల ద్వారా ఆర్థిక అవకాశాలను అందించడం ద్వారా సమాజాలను శక్తివంతం చేయటం కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది" అని అన్నారు. ప్రపంచ రికార్డులను సాధించడంలో దాని గొప్ప వారసత్వంపై ఆధారపడి, ఒకే రోజులో అతిపెద్ద పశువుల సంరక్షణ శిబిరాలను నిర్వహించినందుకు, గతంలో పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ మరియు వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించాయి.

పెరుగుతున్న సైబర్ నేరాలు-చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆధార్ డేటా ప్రయివేటు వ్యక్తులు తస్కరించేలా గతంలో ఆధార్ కార్డు తయారీ, పంపిణీ ప్రయివేటు ఏజెన్సీలకు అప్పజెప్పి నేడు సైబర్ నేరాలు పెరుగుదలకు కేవలం కేంద్ర ప్రభుత్వం విధానాలే కారణం. దొంగలు పోయిన ఆర్నెల్లకు గ్రామసింహాలు అరచినట్లు, పెద్ద కోర్టు ఆధార్ డేటా అంతా చోరి అయిపోయిన ఆరు ఏళ్ళ తరువాత పుట్టస్వామి కేసులో వ్యక్తిగత ప్రైవసీ హక్కు పేరుతో ఆధార్ వివరాలు ఎక్కడ సేకరించాలో, ఉల్లంఘన చేస్తే ఆ ఏజెన్సీలకు వ్యక్తులకు శిక్ష తదితరాలు నిర్దేశించిన తరువాత కూడా ఆధార్ కార్డు తప్పనిసరిగా లాడ్జిలో రూం కోసం కూడా అడుగుతున్నారంటే పెద్ద కోర్టు తీర్పు ఏ మాత్రం అమలు అవుతుందో మనకు తెలుసు. ఈమద్య కాలంలో ప్రతి



ఒక్కరికీ దాదాపు రోజు కనీసం పది కాల్స్ ఏదో మార్కెటింగ్ పేరుతోనో, లేక పోలీసు నేర విచారణ పేరుతోనో లేక నిషేధిత పదార్థాలు మత్తు మాదక ద్రవ్యాలు నివారణ ఏజెన్సీ పేరుతోనో ఫేక్ కాల్స్ వస్తున్నాయి. వివరాలు సేకరించి మన అకౌంట్ లో డబ్బు మాయం చేస్తున్నారు. ఒక పొరుగు రాష్ట్రం లో ఒక సంవత్సరం లో దాదాపు 900 కోట్లు రూపాయలు ప్రజలు నష్ట పోయారు. ఆలశ్యంగా స్పందించిన ప్రభుత్వం కేవలం ప్రచార సాధనాలు ద్వారా మన్ కీ బాత్ అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు అలెర్ట్ పంపుతుంది. అంతటితో మా బాధ్యత ముగిసింది అన్నట్లు ఉంది. అయితే చిత్త శుద్ధి తో ప్రభుత్వం ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం,కేంద్ర ఆర్థిక శాఖ, రిజర్వ్ బ్యాంక్ ద్వారా కనీసం చేసి ప్రజల సొమ్ముకు రక్షణ ఇవ్వొచ్చు. కానీ ఈ బాధ్యతలను కేంద్రం మరిచిపోయి, మీ డబ్బు మీరే కాపాడుకోండి అన్నట్లు వ్యవహరిస్తుంది.చాలా సార్లు బ్యాంకు కస్టమర్ ఏమాత్రం నిర్లక్ష్యం లేకుండానేడబ్బులునష్టపోతున్నారు. ఒక జాతీయ

ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలో ప్రజా అవసరాల దృష్ట్యా పలు గ్రామ సచివాలయంలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు ఆధార్ సేవలను అందజేయుటలో భాగంగా డైరెక్టర్ నిర్ణయం మేరకు మంగళవారం గుడ్లూరు -1 గ్రామ సచివాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంపును ఏర్పాటు చేసిన సందర్భంగా ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఓ వై. వెంకటేశ్వర రావు పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. 0-6సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆధార్ నమోదు చేయుట, 15సంవత్సరాల లోపు వారికి బియోమెట్రిక్ స్కాన్ చేయుటకు, మొబైల్ నెంబర్ యాడ్ చేయుటకు ప్రత్యేకంగా ఈ ఆధార్ క్యాంపును ఏర్పాటు చేశారు. కాబట్టి గ్రామస్తులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు. మంగళవారం, బుధవారం రెండు రోజులు మాత్రమే ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గుడ్లూరు -1గ్రామ సచివాలయంలో ప్రత్యేకంగా ఆధార్ క్యాంపు అందుబాటులో ఉంటుంది అని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి - 20,21తేదీల్లో చెమిడితి పాడు గ్రామాల్లో,24వ తేదీన మోచర్ల గ్రామంలో, 25వతేదీన సాలిపేటలో, 27వ తేదీన దప్పలంపాడు (ఎంపిపి స్కూల్ వెంకటేశ్వరపురం)లోను, 28వ తేదీన పూరేటి పల్లి గ్రామాల్లో ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయుట జరుగుతుంది కాబట్టి మండలం ప్రజానీకం ఈ అవకాశంను వినియోగించుకునేలా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, డిజిటల్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండి ముందోస్తూ ప్రణాళిక ప్రకారం ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి అని ఎంపీడీవో తెలిపారు.

లక్ష్మీనరసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు : పెంచలకోన క్షేత్రం నందు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ నక్షత్రం స్వాతి నక్ష త్రం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి పంచామృత అభిషేకం మరియు చందన అలంకారం తదనంతరం శ్రీ వార్లకు మూల మంత్ర నృసింహ యాగం మరియు గం.11. శ్రీవార్లకు కళ్యాణో త్సవం, సాయంత్రం గం. 6.లకి బంగారు గరుడసేవ క్షేత్రోత్సవం ఆలయప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛర ణలతో మంగళ వాయిద్యాల నడుమ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధి కారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.

పెరుగుతున్న సైబర్ నేరాలు-చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి) బ్యాంకు ఖాతా దారులకు డెబిట్ కార్డ్ లు తయారు ప్రయివేటు ఏజెన్సీకి అప్పజెప్పారు. ఆ ఏజెన్సీ తయారీ చేసి పాస్ వర్డ్ డేటాను(తొలి పాస్ వర్డ్ మార్చకుండా) ఉన్న కస్టమర్ల అకౌంట్ లలోనుండి లక్షలు కాజేసారు. ఒక గృహిణి అకౌంట్ లోనుంచి ఆమెకు తెలియకుండా దాదాపు అరవై వేల రూపాయలు రైల్వే టిక్కెట్లు, ఇతర కొనుగోలు చేసినట్లు పాస్ బుక్ ప్రింట్ చేస్తే తెలిసింది. ఇంత బరితెగిస్తున్నా, కస్టమర్ల వైపునుంచి ఏ నిర్లక్ష్యం లేకపోయినా అది బ్యాంకు బాధ్యతే అని రిజర్వ్ బ్యాంక్ సర్క్యులర్ ఉన్నా జాతీయ బ్యాంకుతో పెద్ద పోరాటం ఆ బ్యాంకు వినియోగదారుడు చేయాల్సి వచ్చింది. తీరా ఫిర్యాదు ఇస్తే సదరు 1930 సరిగా స్పందించలేదని ప్రజలు వాపోతున్నారు. ఉల్లంఘన చేసిన ఏజెన్సీ,వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఆవిధంగా చట్టం చేయొచ్చు. ఇంకా రిజర్వ్ బ్యాంక్ తన నియంత్రణ లో ఉన్న అన్ని బ్యాంకుల కు తమ తమ బ్యాంకు ఖాతాల్లో ఇతరుల అకౌంట్ లో నుంచి సైబర్ మోసాలు ద్వారా నగదు బదిలీ అయిందని ఫిర్యాదు రాగానే సదరు అకౌంట్ ను ఫ్రీజ్ చేసి ఆఅకౌంట్ కల్గిన కస్టమర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసేలా ఆయా బ్యాంకులను ఆదేశించాలి. మాకేం పట్టదు అని వ్యవహరించే బ్యాంకు మరియు బాధ్యులు ను క్రమశిక్షణ చర్యలకు క్రిమినల్ ప్రాసెక్యూషన్ చేసేలా ఉండాలి. ఇవి చేయడానికి రిజర్వ్ బ్యాంక్ కు నొప్పేమిటి? కేంద్ర ప్రభుత్వం ఆ మాత్రం ఆదేశాలు రిజర్వ్ బ్యాంక్ కు ఇవ్వలేదాఇక ప్రజలు తమకు వచ్చే కాల్స్ కు ఆలోచించి స్పందించి అనవసరం గా వివరాలు ఇవ్వకండి. మొబైల్ మార్చినపుడు పూర్తిగా పాత ఫోన్ లో డేటా ఫ్యాక్టరీ రీ సెట్టింగ్ ద్వారా తొలగించాలి. నూతన ఫోన్ లో బ్యాంకు యాప్ డౌన్లోడ్ చేశాక మీ బ్యాంకు బ్రాంచిని కలిసి సహకారం తీసుకోవాలి. అపుడు అపుడు మీ అకౌంట్ లో డబ్బు సరిచూసుకోండి. ఏవైనా బదిలీలు మీవి కాకపోతే ఫిర్యాదు వ్రాత పూర్వకంగా బ్యాంకు కు ఇవ్వండి. ఫిర్యాదుకురసీదు డిమాండ్ చేయండి.రియల్ ఎస్టేట్,ఫైనాన్స్ అని ముఖ్యంగా ప్రయి వేటు బ్యాంకు లో పేరుతో ఫోన్ చేసి విసిగిస్తూంటే ఆ నెంబర్ లు బ్లాక్ చేయండి. ఇంకా లోన్ యాప్ ల జోలికి వెళ్లకండి. ఏవంటే అవి లింకులు నొక్కకండి. మీ డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డు వివరాలు గోప్యంగా ఉంచడం ముఖ్యం. ఇంకా నేరారోపణ వ్యవస్థ పేరుతో, కోర్టులో కేసులుపేరుతోఎవరైనావీడియో,ఆడియో కాల్స్ చేస్తే స్పందించకుండా ఉండండి. ట్రు కాలర్ లో వచ్చిన పేరు నిజమేనని భ్రమ పడకండి. ట్రూ కాలర్ కస్టమర్ లు కొందరు టీంగా ఏర్పడి ఆ నెంబర్ లు పోలీసు అనో సిబిఐ అనో లేక నార్కొటిక్స్ శాఖ అనో ఫీడ్ చేస్తే మనకూ అలా వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులను,నగదును, అకౌంట్ లలో ఉన్న డబ్బును రక్షించే బాధ్యతను విస్మరించకుండా మనమందరం కేంద్రం పై ఒత్తిడి చేద్దాం.

మద్యం దుకాణాన్ని మరో ప్రదేశానికి తరలించాలి :సిపిఐ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రదేశంలో గాంధీ విగ్రహానికి అతి సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని మరో ప్రదేశానికి తరలించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి సమీపంలో ప్రభుత్వ కార్యాలయాలు అతి సమీపంలో ఉన్న ప్రదేశంతోపాటు కూత వేటుదూరంలో ఉన్న పోలీస్ స్టేషన్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయటం ప్రజలకు మనోవేదన కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో వ్యవసాయ శాఖగా సబ్ డివిజన్ కార్యాలయం, అంగన్వాడి అర్బన్ ప్రాజెక్ట్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయం ,మండల పరిషత్ కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయాలు, ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యాలయాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు సమస్యలపై వస్తుంటారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రానికి , వెలుగు కార్యాలయానికి మహిళలు అధిక సంఖ్యలో వస్తుంటారని ఎంత రక్షణ ఉన్నా మద్యం మత్తులో ఉన్న మందుబాబులు మహిళలపై తెగింపు చర్యలు చేస్తే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. మద్యానికి వ్యతిరేకంగా జాతిని మేల్కొల్పిన మహాత్మా గాంధీ విగ్రహానికి 200 మీటర్ల సమీపంలో మద్యం దుకాణం ఉండరాదని నిబంధన ఉన్న 200 మీటర్ల లోపు ఆయన విగ్రహం ఉన్న ఏ విధంగా మద్యం దుకాణం ఏర్పాటు చేశారని ప్రభుత్వం అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో ప్రజలకు వివరించాలని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మద్యం దుకాణాన్ని మరి ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలతో కలిసి సిపిఐ మద్యం దుకాణం తరలించే వరకు ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ద్రోణాదుల ఆదినారాయణ ఉప్పుటూరి మాధవరావు తదితరులు పాల్గొన్నారు

ఐదుగురు ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లు సస్పెండ్

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీకి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని, డీఈఓ క్లస్టర్ ఏపీ డి మృదుల, కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ జరిగింది. ఈ తనిఖీలో మండలంలోని ఐదు పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు విధి నిర్వహణలో అలసత్వం, మస్టర్ల నమోదులో తేడాలు, జాబ్ కార్డులోని వివరాలు పూరించడంలో విఫలమైనందున ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని విధులు నుండి సస్పెండ్ చేశారు. రుద్రకోట ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ రాఘవేంద్ర, రాజువారి చింతలపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ మాబు, సర్వాయిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ జంపాన్ రమేష్, తుమ్మలపెంట ఫీల్డ్ అసిస్టెంట్ పి నాగేశ్వరరావు, పెద్ద పట్టపు పాలెం ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండల ను సస్పెండ్ చూస్తున్నామని పిడి గంగాభవాని తెలిపారు.

విశ్రాంతి ప్రధాన ఉపాధ్యాయునికి ఘన నివాళి

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి విశ్వోదయ బాలికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా 18 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన కె. భగీరధి 13న బెంగళూరులో స్వర్గస్తులైనారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మంగళవారం స్థానిక విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వోదయ సంస్థల రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి పాల్గొని కె. భగీరధికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీమతి భగీరధి వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి పాఠశాల సర్వోత్తో ముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు అన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు మాట్లాడుతూ కె. భగీరధి భౌతికంగా లేకున్నా వారు అందించిన స్ఫూర్తి చిరస్మరణీయం వారి మరణం మనందరికీ తీరని లోటు లోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్

పి4 సర్వేపై అవగాహన

విశాలాంధ్ర -రాపూరు : పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ పి 4 సర్వే ఈ నెల 20 తెది గురువారం నుండి ప్రతి ఇంటి లోని వస్తువులు ఫ్యాన్లు, టీవీ,ఏసి, ఫ్రిజ్,వాహనాలు, ఫ్యామిలీ నెంబర్స్ ను సర్వే నిర్వహించె కార్యక్రమంపై ఈనెల 19వ తేది బుధవారం మండలంలోని సర్వేర్లకు అవగాహన కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగునని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి భవాని తెలియజేసారు.

పారా లీగల్ వాలంటీర్లుగా

పనిచేయుటకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లా న్యాయసేవాధికార సంస్థ నెల్లూరు, మండల న్యాయసేవాధికార కమిటీలు గూడూరు, కోవూరు, కావలి, ఆత్మకూరు, వెంటగిరి, కోట, సూళ్లూరుపేట, నాయుడుపేట, ఉదయగిరిలలో పారా లీగల్ వాలంటీర్లుగా (న్యాయసేవ సహాయకులు) పనిచేయుటకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. గీత ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఇంటర్, ఆపైన విద్యార్హత సర్టిఫికెట్లు, రెండు పాస్‌ఫోటోలు, రిజిష్టరుపోస్టు చేయుటకు సెల్ఫ్ అటెస్టెడ్ ఎన్వలప్ కవర్ రూ.25 స్టాంపులతో జతచేసి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఒక సంవత్సర కాలపరిమితితో భర్తీ అయ్యే ఈ పోస్టులకు ఏపి స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు నిర్ధారించిన గౌరవ వేతనాన్ని అందిస్తామని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను "ఛైర్మన్ కం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయసేవా సదన్, డిస్ట్రిక్ట్ కోర్టు కాంపౌండ్, నెల్లూరు వారికి రిజిష్టరు పోస్టు ద్వారా మాత్రమే పంపాలని సూచించారు. రిజిష్టరుపోస్టుపై "అప్లికేషన్ ఫర్ ఎంపానెల్‌మెంట్ ఆఫ్ పారా లీగల్ వాలంటీర్స్" అని వ్రాయాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 26వ తేదీ సా.5 గంటలలోగా తమకు చేరేలా రిజిష్టరు పోస్టు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఇంటర్వ్యూ ఆధారంగా ఈ ఎంపికలు వుంటాయన్నారు. పూర్తి వివరాలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రజలకు చట్టపరంగా న్యాయసహాయం అందించేందుకు ఆసక్తిగల పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీ సేవకులు, లా డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావు పేటలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని మూడురోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమంలో ఐ సి డి ఎస్ మరియు పాఠశాల విద్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించ వలసి ఉంటుందన్నారు. ఒకట ి మరియు రెండు తరగతులలో విద్యానాణ్యత పెరుగుపరచడానికి, స్థానిక అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలను ఆవిష్కరించుటకు సాల్ట్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు మరియు అంగనవాడి కార్యకర్తలకు, విద్యా సామర్థ్యాన్ని పెంపొందించి ముందుకు తీసుకుని వెళ్లడమే జ్ఞాన జ్యోతి ప్రధాన లక్ష్యం అన్నారు. పై కార్యక్రమంలో సిడిపిఓ సౌజన్య, మండలపరిషత్ అభివృద్ధి అధికారిసుబ్రహ్మణ్యం, విద్యాశాఖ అధికారులుజయమ్మ, నరసింహారావు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలకు ఏర్పాట్లు:ఆర్డీవో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 26 న మహా శివరాత్రి సందర్భంగా నెల్లూరు మూలాపేటలోని భువనేశ్వరి సమేత శ్రీ మూలాస్థానేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నెల్లూరు ఆర్డీవో ఎన్ ఎస్ అనూష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మూలపేట శివాలయ ఆవరణలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 21 నుండి మార్చి5 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు విశేషంగా హాజరవుతారని అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్ శాఖ వారు శివాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి బ్లీచింగ్, మంచినీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, కాలువలను శుభ్రపరచుట తదితర పనులు చేయాలన్నారు. కోనేరును శుభ్రపరచడంతో పాటు ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా శానిటేషన్ సిబ్బందిని మూడు షిఫ్టుల్లో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ వారు బందోబస్తు ఏర్పాటుతోపాటు రథోత్సవం రోజున ప్రత్యేక రోప్ పార్టీని ఏర్పాటు చేయాలని సూచించారు. క్రౌడ్ మేనేజ్మెంట్ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అంతరాయం లేని విద్యుత్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా రథోత్సవం జరిగే అన్ని ప్రాంతాల్లో గుంతలు లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రాథమిక చికిత్సకు అవసరమైన అన్ని మందులతో పాటు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆర్ డి ఓ, ఇతర అధికారులతోకలిసిఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఎస్పీ సింధు ప్రియ దేవాదాయ సహాయ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి ఇంకా విద్యుత్, ఆర్ అండ్ బి, ఫైర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసిన ఉపతనిఖీ అధికారి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరుమండలంలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (ఉర్దూ). షేక్. ఖాజా మొహిద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా తనఖీ అధికారి పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవితే ఉన్నత స్థానాల్లోకి చేరుకుంటారని విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను, పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయిని హాబీబా తరన్నుమ్కు విద్యార్థుల నమోదు, హాజరు పెంచాలని, గ్రామస్తుల సహకారంతో ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రానున్న ఎఫ్. ఏ-4 పరీక్షలకు సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. హాజరైన విద్యార్థులు అందరూ నూరు శాతం మధ్యాహ్న భోజనం చేయడం పట్ల ప్రధానోపాధ్యాయిని అభినందించారు.

అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ

విశాలాంధ్ర- గుడ్లూరు: గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ లో భాగంగా జ్ఞాన జ్యోతి 3 రోజుల అంగన్వాడీ వర్క్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి -2 గోవర్ధన్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, ఐసిడి ఎస్ సూపర్వైజర్లు కామేశ్వరి, నీలాంబరి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. డిఆర్పిలు ఎ.విజయకుమార్, పి.వరముని కుమార్, టీ.చంద్రశేఖర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలం లో ఉన్న అన్నీ అంగన్వాడీ సెంటర్స్లో ఉన్న అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9-0 నుండి సాయంత్రం 5-0 గంటల వరకు ఉంటుందని ఎంఈఓ తెలిపారు.

దేశంలో ఆర్థిక సంక్షోభం:కాంగ్రెస్

విశాలాంధ్ర -ముత్తుకూరు: దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనందు వల్లే ఆర్థిక సంక్షోభంతో కేంద్రం, రాష్ట్రం ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ సంక్షోభం లేదని ఈ విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు, ప్రధాన కార్యదర్శి కలిందర్ లు తెలిపారు. మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం ముత్తుకూరు మండలాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరిగిందన్నారు. స్థానికులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి కత్తి వెంకటేష్, తడ వైస్ ప్రెసిడెంట్ మురళి, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కృపానందం, కాంగ్రెస్ పార్టీ ముత్తుకూరు మండల అధ్యక్షులు దాసరి అంకయ్య పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని చెన్నూరు మేజర్ పంచాయతీలోని సిద్ధారెడ్డిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బివిఆర్ నాయక్ ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం జరిగింది. కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాను సారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి శంకుస్థాపన చేపట్టారు. ఈ సంద ర్భంగా పమిడి రవికుమార్ చౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కృషితో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతురావు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి నాయుడు, మద్దెల మల్లికార్జున రావు, వేముల సుమన్, నేలపాటి సుబ్బనాయుడు, గంగయ్య, గోను మాలకొండయ్య, గ్రామ ప్రజలు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ

విశాలాంధ్ర- మనుబోలు: స్థానిక మనుబోలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ లో భాగంగా జ్ఞాన జ్యోతి 3రోజుల అంగన్వాడీ వర్క్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధి ఖారి -2 ఏ.వి .రమేష్ కుమార్, మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. దేవిడ్, ఐ సి డి ఎస్ సూపర్ వైసర్లు సిహెచ్. రమణమ్మ ,పద్మ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు న్యాయమైన పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం ఎంఈఓ రమేష్ కుమార్ జ్యోతిల మీదగా ప్రారంభించారు. అనంతరం సిహెచ్ రామకృష్ణ, జి. హరినాథ్ రెడ్డి, జి .రోశయ్య, రాదయ్య ,ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమం ఉదయం 9-0 నుండి సాయంత్రం 5-0 గంటల వరకు ఉంటుందని ఎంఈఓ తెలిపారు.

వివోఏలకు లోకోస్ శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద దేశంలోని 29 రాష్ట్రాల పొదుపు సంఘాల సభ్యులను ఒకే యాప్ కిందకు తీసుకొని వచ్చేందుకై ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. మొదటిగా ప్రొఫైల్ మేనేజ్మెంట్ సంఘ సభ్యుల మొత్తం సమాచారం ఉంటుందని, అందులో సభ్యురాలి ప్రొఫైల్, సంఘ బంధం, సంఘమిత్ర సమాచారం ఉంటుందన్నారు. రెండవది సంఘ సభ్యురాలు ఆర్థిక కార్యకలాపాలు తెలియజేసేది ఫైనాన్షియల్ ప్రొఫైల్ అని తెలిపారు. సంఘం ప్రారంభమైనప్పటి నుండి ఆ సభ్యురాలు, ఆ సంఘం ఆర్థికపరమైన కార్యకలాపాలను కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. వివోఏలు గ్రామస్థాయిలో పొదుపు సభ్యులకు తెలియజేసి పూర్తి సమాచారాన్ని ప్రతి సంఘం కి తెలియజేసి అందులోని సభ్యులకు కూడా తెలియజేసి ఆయా వివరాలను పొదుపు ఎంత, బ్యాంకుల ద్వారా ఎన్ని రుణాలు తీసుకున్నారు, సంఘ బంధం ద్వారా ఎన్ని రుణాలు తీసుకున్నారు. సంఘమిత్ర ద్వారా ఎన్ని రుణాలు తీసుకున్నారు అన్న పూర్తి సమాచారాన్ని ఈ యాప్లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. దీనిపై ఈనెల 18 ,19 ,20 తేదీలలో శిక్షణ ఇస్తున్నామని ఏరియా కోఆర్డినేటర్ ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 39 సంగబంధాల వివోఏలు హాజరు కావడం జరిగింది అన్నారు. అలాగే ఈ శిక్షణకు టిఓటిగా ఖాజా మస్తాన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మధుసూదన్, ఎఫ్బిఓసిసి పెంచల బాబు, సీసీలు శేష, రవీంద్ర, నిర్మలమ్మ, మస్తానమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మూడు వాహనాలు సీజ్

విశాలాంధ్ర- గుడ్లూరు: గుడ్లూరు మండలం దారకాని పాడు సమీపంలో ఉన్న మన్నేరులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు వాహనాలను సోమవారం సాయంత్రం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి పూజ రాత్రి 9 గంటల సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి స్థానిక వీఆర్వోకి అప్పగించి వెళ్లారు. వీఆర్వో స్థానిక ఎస్సైకి వాహనాలను అప్పగించారు. సోమవారం ఉదయం అక్రమంగా ఇసుకను రాత్రి వేళల్లో వేరొక చోటికి తరలించేందుకు సిద్ధం చేస్తున్న సందర్భంగా గ్రామస్తులు సబ్ కలెక్టర్కు సమాచారం అందించడంతో సబ్ కలెక్టర్ 9 గంటల సమయంలో వెళ్లడంతో సబ్ కలెక్టర్ వాహనాన్ని చూసి వారు వెళ్లిపోయారు. ఇసుక రీచ్ లోకి వెళ్లటానికి ఒకే మార్గం కావడం వలన సబ్ కలెక్టర్ ఎదురుగా వస్తే అరెస్టు చేస్తారని భయంతో వారు వాహనాలు వదిలి చెట్ల గుండా పరారై వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. జెసిబి డ్రైవర్ అప్రమత్తమై జెసిబీని ఆ ప్రాంతం లేకుండా వేరే ప్రాంతానికి కనిపించకుండా తరలించారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమల శ్రీ పూజ స్థానిక విఆర్ఓకి గుడ్లూరు పోలీసులకి వాహనాలను స్వాధీనం చేయమని వెళ్లిపోయారు. మంగళవారం విఆర్ఓ ఫిర్యాదు మేరకు గుడ్లూరు ఎస్సై వెంకట్రావు వాహనాలను స్వాధీన పరు పరచుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

నేటి నుండి ఆధార్ క్యాంపు నిర్వాహణ

సచివాలయం సిబ్బందికి బాధ్యతలు: ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో ఈ నెల 19 వ తేది బుధ వారం నుండి ఏప్రెల్ 4 వతేది వరకు జరుగు ఆధార్ క్యాంపులు జరు గునని ఎంపిడిఓ భవాని తెలియ జేసారు. ఈ సందర్భంగా తెలియ జెస్తూ ఈ నెల 19 నుండి 24 వ తేది వరకు రాపూరు 25 వతేది నుండి 27 తేది వరకు పంగిలి ఈ నెల 28 వతేది నుండి మార్చి 1 తేది వరకు ఆకిలి వలం 3 వ తేది నుం డి 4 వింతేముంది వరకు గుండవో లు గ్రామం 5 వ తేది నుండి 6 తేది వరకు గుండవోలు సచివాల యంబీ7 నుండి 10 వరకు గోనుపల్లి 11 నుం డి 12 వతేది వరకు తేగచర్ల 13 సిద్ద వరంబీ15 జోరపల్లిబీ18నుండి 23 వరకు బొజ్జనపల్లి, గిలకపాడు 23 నెల్లపల్లి 26 వెపినాపి,28 వతేది సంక్రాంతి పల్లి, ఏప్రిల్ 1 వతేది కంబలపల్లి, 3 వ తేది రాపూరు గ్రామలలో గ్రామాల్లోని సచివాలయాలలో ఐటిడిఏ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెం ట్ లు,నిర్ణయించి తేదిలలో గ్రామ సచివాలయాలలో సదరు క్యాంపు నందు న్యూ ఆధార్,ఆధార్ అప్డేషన్ కరక్షన్ ప్రజలందరికి చేయడం జరుగుతుం దని ఎంపిడిఓ భవాని తెలియజేసారు.

ప్రతి రైతు ఐడి నంబర్లు నమోదు చేసుకోండి

: జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లాలో ప్రతి రైతు రైతు సేవ కేంద్రంలో తమ ఐడి నంబర్లు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మనుబోలు మండలం జట్ల కొండూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి సాగు కోత దశకు వచ్చిందని, గ్రామంలో ఆర్ఎన్ఆర్, కే ఎస్ ఎం రకాలను సాగు చేయడం జరిగిందని, ఈ వెరైటీలకు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో డిమాండ్ బాగా ఉందని కనుక కొనుగోలుదారులు ఈ వెరైటీలను కొనుగోలు చేయడంలో మొగ్గు చూపుతున్నారని అన్నారు. అమ్మకం విషయంలో రైతులకు ఏదైనా ఇబ్బందులు కలిగితే జిల్లా వ్యాప్తంగా 297 రైతు సేవ కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్క రైతు ఐడి నెంబర్ నమోదు చేసుకొని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయాలు చేసుకోవచ్చని తెలిపారు. రైతు సేవ కేంద్రాల్లో ఐడి నెంబర్ పొందేందుకు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో నమోదు చేసుకోవాలని చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. అదేవిధంగా రైతులకు ఐడి కార్డు ఉంటేనే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన అన్నిరకాల సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉండేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలిపారు. అనంతరం ఆమె గ్రామంలోని పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సర్పోజి,ఏడి శివ నాయక్,ఏఓ జహీర్ గ్రామంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

బిలకూట క్షేత్రంలో బ్రహ్మోత్సవాల సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కొండ బిట్రగుంటలో 11వశతాబ్దంలో చోళరాజులచే నిర్మించబడి, నారద మహర్షిచే ప్రతిష్ఠించబడిన శ్రీబిలకూటక్షేత్ర ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 9వతేదీ నుండి15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడునున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకు ముందస్తుగా కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దేవస్థానం ప్రాంగణంలో అన్నిశాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులతో సమన్వయకమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవాలను నభూతో నభవిష్యతి అన్నరీతిలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, ఆధ్యాత్మికతకు అంతరాయం జరగకుండా, అధికారులందరూ సమన్వయంతో నిర్వహించాలని ఎంఎల్ఏ సూచించారు. రాబోవు కాలంలో దాతలు, ప్రభుత్వ పెద్దల సహాయ సహకారంతో దేవస్థానం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుందన్నారు. పై కార్యక్రమంలో కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ డిఎస్పీ శ్రీధర్, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవోసుబ్రహ్మణ్యం, పాలక మండలి మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లో రైతులు కూరగాయలు విక్రయించుకోవచ్చు

-మార్కెటింగ్ సంచారకులు అనితకుమారి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లాలో రైతులు పండిస్తున్న కూరగాయలు, నేరుగా రైతులు దగ్గరలోని రైతు బజార్లలో విక్రయాలు సాగించుకోవచ్చని, సహాయ మార్కెటింగ్ సంచారకులు అనిత కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కూరగాయలు పంట సీజన్ అయినందున, సరుకు దిగుబడి అధికంగా ఉంటుందని తెలిపారు. పల్లెల్లో కూరగాయలు అమ్మకాలతో రైతులకు, ఆశించిన ఫలితం రైతులకు వచ్చే అవకాశాలు తక్కువ అని తెలిపారు. దీంతో రైతులు ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా నేరుగా రైతులు, దగ్గరలోని రైతు బజార్లో ఆరోజు ధరలతో విక్రయించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను పల్లెల్లో, మండలాలలో అందుబాటులో ఉన్న ఉద్యానవన శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ శాఖ కార్యదర్శులకు కూరగాయలు పండించే రైతులు వివరాలు అందజేయాలని తెలిపారు. రైతులు నష్టం వాటిల్లకుండా దగ్గరలో ఉన్న రైతు బజార్లలో కూరగాయల రైతులకు, పండించిన కూరగాయలు అమ్ముకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు

చెరువు భూములతో వ్యాపారాలు చేస్తే సహించం

విశాలాంధ్ర-బిట్రగుంట : రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు భూములతో వ్యాపారాలుచేస్తే సహించబోమని, అధికారులు పేర్కొన్నారు. కోవూరు పల్లిచెరువు పక్కన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల చాలా మంది చెరువు భూములు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ఈవిషయంపై కోవూరుపల్లి చెరువు పక్కన 335, 333 సర్వేనంబర్ రోడ్డుపక్కనవారికి ఇచ్చిన స్థలం 12 ఎకరాలు అయితే దానిని 50 ఎకరాలు చేసి చుట్టూ గోడలుకట్టి చెరువు మధ్యన నిర్మాణాలు చేసి ఉండగా ఈ విషయం పత్రికలలో రావడంజరిగిందన్నారు. దాంతో తూతూమంత్రంగా ఒకటి, రెండు ఎకరాలు మాత్రం తొలగించి చేతులు దులుపు కున్నారు. ఆక్రమణ జరిగిన చెరువు పొలాన్నిపూర్తిగా తొలగించాలని రాష్ట్ర లోకాయుక్తలో చైర్మన్ జస్టిస్ లక్ష్మరెడ్డి నాయకత్వంలోఉన్న వారికి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఫిర్యాదు చేయడంతో మంగళవారంరెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు , సచివాలయ అధికారులు, సంబదిత సర్వే నంబర్లలో కొలతలు తీసుకొని పరిశీలించారు. పై కార్యక్రమంలో కోవూరుపల్లి రైతులు ఇందుపూరు రాము, నాటకరాణిభాస్కర్, దళిత సంఘర్షణసమితిజిల్లాఅధ్యక్షులు ఎస్ మల్లి , ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. బుధవారంకూడా సర్వే కొనసాగించి చెరువు భూములు అన్యాక్రాంతమైతే స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలియచేసారు.

అన్ని వర్గాలకు విద్య చేరువైతేనే దేశాభివృద్ధి సాధ్యం: ఆవాజ్

-ఆవాజ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయాలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: అన్ని వర్గాల ప్రజలకు విద్య అందితేనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం నగరంలోని మినీ బైపాస్ వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ 117 జీవోను గత ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ జీవో వలన దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. తద్వారా జిల్లాలో కొన్ని స్కూళ్లు మూతపడ్డాయని చాలామంది విద్యకు దూరమయ్యారన్నారు. స్కూళ్లలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు మెరుగైన చదువు అందడం లేదన్నారు. సిఐటియు జిల్లా నాయకులు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రతి సారి విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయని తద్వారా పేద బడుగు, బలహీన, వర్గాల పిల్లలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. పేదలను చదువుకు దూరం చేసే చర్యలను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమారి, మస్తాన్ బి మాట్లాడుతూ మోడల్ స్కూల్ ల పేరుతో మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో స్కూలు పెడితే విద్యార్థినులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందన్నారు. అందువలన ప్రస్తుతం స్థానికంగా ఉన్న స్కూళ్ల ద్వారా మెరుగైన విద్య కు కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉపాధ్యాయుల భర్తీ విషయంలో చిన్నచూపు చూస్తున్నారని అందువలన వీలైనంత త్వరగా డీఎస్సీ ఇచ్చి ఉపాధ్యాయులను భర్తీ చేయాలని అప్పుడే విద్యార్థులకు మెరుగైన విద్య అందించే అవకాశాలు ఉంటాయన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పులు కేంద్రం ఏ విధంగా అయితే చెబుతుందో ఆ విధానాలే రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఈ విధానాలు విద్యార్థులకు శాపంగా మారుతున్నాయి అన్నారు. జమాతే ఇస్లామీ హింద్ జిల్లా నాయకులు నవీద్ మాట్లాడుతూ ఉర్దూ భాష దేశంలోనే ప్రాచీన భాష అని తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఉర్దూ మీడియం ఉన్న స్కూల్లో ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించాలన్నారు. ఉర్దూ భాషను బలోపేతం చేయాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు నబీవుల్లా మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా 117 జీవోను ఖచ్చితంగా రద్దు చేయాల్సిందేనని అన్నారు. మరో రిటైర్డ్ ఎంప్లాయి మునీర్ మాట్లాడుతూ మొట్ట మొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఏర్పాటు చేసిన విద్యా వ్యవస్థ బలమైనదని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ బలమైన విద్యా వ్యవస్థను నాశనం చేసేదానికి ఈ కొత్త రకం జీవోలన్నీ తీసుకొచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, షేక్ జానీ బాషా, షేక్ మునీర్ భాష, సయ్యద్ రవూఫ్, షేక్ నాయబ్, నగర నాయకులు సమీవుల్లా, షేక్ సలాం, ఇతర ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్న సిపిఐ ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ ,న్యూ డెమోక్రసీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని సిపిఎం కార్యాల యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరిం చాలని పిలుపునిచ్చారు.ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించు కు పోయినందున ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం గర్హనీయం. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని, ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయిం దన్నారు. అవసరం ఉన్నప్పటికీ ఉపాధిహామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదని మండిపడ్డారు. ధరల పెరుగుదల, జీఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందని విమర్శించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ సి ఎ గౌస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోహన్ మాట్లాడుతూ ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22 శనివారం సాయంత్రం 4 గంటలకు కందుకూర్ లోని ఎన్జీవో హోమ్ నందు జరుగు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, షేక్ హుస్సేన్, మురళి, సిఐటియు నాయకురాలు సల్మా, మల్లిక తదితరులు పాల్గొన్నారు.